ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 22.03.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. నియోజకవర్గాల పునర్విభజన - డీలిమిటేషన్ అంశంపై దక్షిణాది రాష్ట్రాలు ఏకమవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
2. తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ ఎదుర్కొంటున్న మద్యం కుంభకోణం ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నియోజకవర్గాల పునర్విభజనపై సమావేశం నిర్వహించారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు.
3. నల్గొండ జిల్లాలో రెండు కోళ్ళ ఫామ్ లలో బర్డ్ ఫ్లూ వ్యాధి సోకడంతో అధికారులు అప్రమత్తమై తగు చర్యలు చేపట్టారు.
4. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఈరోజు, రేపు ఉరుములు,మెరుపులు ఈదురుగాలులతో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది.

-------------------------

**DELIMITATION – JAC**

చట్ట సభల నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్)పై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ నేతృత్వంలో డీఎంకే పార్టీ ఆధ్వరంలో బీజేపి యేతర

రాష్ట్రాల నాయకులతో మొదటి జేఏసి సమావేశం ఈ రోజు జరిగింది. రెండవ సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశం హైదరాబాద్ లో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తెలిపారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి స్టాలిన్ మాట్లాడుతూ... జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్ విభజన చేస్తే పార్లమెంట్ లో రాష్ట్రాల ప్రాతినిధ్యం తగ్గుతుందని ఇది ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఈ సమావేశానికి కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు.

**NSD**

-------------------------

**CM**

నియోజకవర్గాల పునర్విభజన అంశాన్ని దక్షిణాది రాష్ట్రాలు సంయుక్తంగా ఎదుర్కోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. చట్ట పరమైన నియోజకవర్గాల పునర్ విభజన పై మొదటి సంయుక్త కార్యాచరణ కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... దక్షిణాది రాష్ట్రాలు వేగంగా ఆర్థికాభివృద్ధి, జీడీపీ పెరుగుదల, తలసరి ఆదాయం పెరుగుదల, ఉపాధి కల్పన, మెరుగైన మౌలిక సదుపాయల అభివృద్ధి, సుపరిపాలన, సామాజిక సంక్షేమాన్ని సాధించాయని పేర్కొన్నారు.

**-----------బైట్ రేవంత్ రెడ్డి -----------**

డీలిమిటేషన్ ప్రతిపాదనను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించలేవని, ఇది రాష్ట్రాలకు రాజకీయ పరిమితిని విధిస్తుందని, రాష్ట్రాల మధ్య అసమానతలకు దారితీస్తుందని రేవంత్ రెడ్డి చెప్పారు. న్యాయబద్ధంగా లేని పునర్విభజనపై బీజేపీని అడ్డుకోవాలని దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులను ముఖ్యమంత్రి కోరారు.

**PN**

----------------------

**ADD DELIMITATION**

దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.టి. రామారావు ఆందోళన వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ దక్షిణాది రాష్ట్రాల భవిష్యత్తుకు ముప్పు కలిగిస్తుందని, దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక సహకారం పరిపాలన విజయాలు, ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తుందని కె.టి రామారావు వ్యాఖ్యానించారు .

**PN**

**---------------------------**

**BANDI**

తమిళనాడులోని అధికార డీఎంకే పార్టీ ఎదుర్కొంటున్న మద్యం కుంభకోణం ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజనపై సమావేశం నిర్వహించారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లాలో ఈ రోజు విలేకరలతో బండి సంజయ్ మాట్లాడుతూ.... డీలిమిటేషన్ కు ఇంకా నియమ నిబంధనలు

పెట్టలేదని, దక్షిణాది రాష్ట్రాల్లో స్థానాల సంఖ్య తగ్గించబోమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇప్పటికే స్పష్టం చేశారని అన్నారు. చెన్నైలో జరిగిన ఈ సమావేశానికి హాజరైన వారందరూ అవినీతి పరులని, ఇది దొంగాల ముఠా సమావేశమని బండి సంజయ్ అన్నారు.

**PTC**

-------------------------

**BIRD FLU**

నల్గొండ జిల్లాలో ఈరోజు రెండు కోళ్ల ఫాములకు బర్డ్ ఫ్లూ వ్యాధి సోకింది. వెంటనే అధికారులు అప్రమత్తమై తగు చర్యలు చేపట్టారు. నల్గొండ జిల్లాలో చిట్యాల మండలంలోని గుండ్రంపల్లి గ్రామంలో భూదాన్ పోచంపల్లి మండలం దోతేగూడెం గ్రామంలో బర్డ్ ఫ్లూ కేసులు నమోదయ్యాయి. భూపాల్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ ఈ రెండు కోళ్ల farm లా నుండి సేకరించిన నమూనాలను ఈ రోజు పాజిటివ్ గా ప్రకటించడంతో రాష్ట్ర పశుసంవర్ధక శాఖ అధికారులు అప్రమత్తమై చర్యలు చేపడుతున్నారు. ఈ మేరకు గుండ్రంపల్లి గ్రామంలో ఇప్పటివరకు 1,50,000 కోళ్లను, దూది గూడెం గ్రామంలో 40 వేల కోళ్లను పాతి పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. వ్యాధి వ్యాప్తిని నిరోధించేందుకు రెండు కోళ్ల ఫాంలలో శానిటేషన్ చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ ఉన్నతాధికారి తెలిపారు

**DESK**

----------------------

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

-------------------------

**ASSEMBLY**

ప్రతిపక్షాల పట్ల అధికార పక్షం వైఖరీని నిరసిస్తూ బీఆర్ఎస్ సభ్యులు ఈరోజు శాసన సభ నుండి వాకౌట్ చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో మాజీ రోడ్లు భవనాల శాఖ మంత్రి వి. ప్రశాంత్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య రాష్ట్రంలోని రోడ్ల మౌలిక సదుపాయల అభివృద్ధిపై వాగ్వివాదం చోటు చేసుకుంది. గత ప్రభుతం బీఆర్ఎస్ హయాంలో సుమారు 22 వేల కోట్ల రూపాయల వ్యయంతో 8 వేల 672 కిలో మీట్ల డబుల్ లేన్ రోడ్లు, 669 కిలో మీటర్ల 4 లేన్ల రోడ్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. గడిచిన 10 నెలల్లో ప్రకటించిన 769 కిలో మీటర్ల రోడ్డు నిర్మాణ లక్ష్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 55 కిలోమీటర్లు మాత్రమే అభివృద్ధి చేసిందని అన్నారు. ప్రతిపాదిత హైబ్రిడ్ అన్విటీ మోడల్ హెచ్ఎఎం కింద రోడ్ల అభివృద్ధి పై రోడ్లు భవనాల శాఖ మంత్రి ఆయన సమాధానం కోరారు.

**PN**

-----------------------------

**WATER SECURITY**

ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా నీటి సంరక్షణ, నీటి ప్రాముఖ్యతపై రాష్ట్ర వ్యాప్తంగా అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ రోజు రాజేంద్ర నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం, డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మెమోరియల్ ట్రస్ట్ రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించింది., ట్రస్ట్ కార్యదర్శి మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ... టి. హన్మంతరావు ప్రతిపాదించిన నాలుగేళ్ల నీటి సంరక్షణ పద్ధతి ఉత్తమ పద్ధతి అని, జహీరాబాద్ సమీపంలో గొట్టిగారి పల్లి వద్ద ఈ వ్యూహం విజయవంతంగా కొనసాగుతున్నదని ఆయన గుర్తు చేసుకున్నారు. నీటి సంరక్షణలో రైతుల భాగస్వామ్యం పెంపొందించాలని వారు సూచనలు తీసుకోవాలని విశ్వ విద్యాలయ పరిశోధన రిసర్చ్ డైరెక్టర్ బలరాం అన్నారు.

**MSL**

-----------------------

**కామారెడ్డి**

కామారెడ్డి జిల్లా క్యాసంపల్లి గ్రామ రైతు వేదికలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని భూగర్భ జలాలు, వాటి సంరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. భూగర్భ జల శాఖ, KART NGO సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు

**PTC – కామారెడ్డి**

--------------------------

**ప్రపంచ నీటి దినోత్సవం**

ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని, భూగర్భ జలాల పెంపుదల కోసం ప్రభుత్వం ఎన్నో రకాల పనులు చేపడుతుందని రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ఎంజిఎన్ఆర్ఇజిఎస్ అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ ముల్క అరుణ చెప్పారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా ఆమె మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ...

**---------బైట్ ముల్క అరుణ ---------**

**పి టి సి, రాజన్న సిరిసిల్ల**

-----------------

**WEATHER**

రాష్ట్రంలోని ఉమ్మడి ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ,జనగాం జిల్లాల్లో ఈరోజు, రేపు ఈదురుగాలులతో వడగండ్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతోకూడి వర్షం కురిసే అవకాశం ఉందని ఆ శాఖ తెలిపింది. రానున్న రెండు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల మేర తగ్గుతాయని ఆ తర్వాత 2 నుండి 3 డిగ్రీల సెల్సియన్ ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతాయి. గడిచిన 24 గంటల్లో జగిత్యాల,

కొమురంభీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో వడగండ్ల వర్షం కురిసింది.

**PN**

----------------------------

**సూర్యాపేట**

బెట్టింగ్ ఆప్స్ ప్రమోషన్ కేసులో సూర్యాపేట జిల్లాకు చెందిన యూట్యూబర్ బయ్య సన్నీ యాదవ్ పై లుకౌట్ నోటీసులు జారీచేశారు. సన్నీ యాదవ్ విదేశాలకు పారిపోయిన నేపథ్యంలో అతనిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. భారతదేశంలోకి అడుగుపెట్టిన వెంటనే అతన్ని అరెస్టు చేస్తామని సూర్యాపేట డీఎస్పీ రవి తెలిపారు.

**-------------- Byte.... రవి, DSP ----------**

ఇంటర్నేషనల్ బైక్ రైడర్ బయ్యా సన్నీ యాదవ్ బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసి పెద్ద ఎత్తున డబ్బులు సంపాదించినట్టు పోలీసుల ఎంక్వైరీలో తేలింది.

**Suryapet/PTC**

-------------------

**WAVES**

ముంబైలో జరిగే 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్-వేవ్స్-2025 లో అన్ రీల్ సినిమాటిక్ ఛాలెంజ్ లో పాల్గొనేందుకు తెలంగాణ వీఎఫ్ఎక్స్, యానిమేషన్, గేమింగ్ అసోసియేషన్ దరఖాస్తులను ఆహ్వానిస్తుంది. వేవ్స్ సమ్మిట్ లో జరగబోయే యానిమేషన్, గేమింగ్, వీఎఫ్ఎక్స్ పోటీలో పాల్గొనేందుకు

ఆసక్తి గలవారు ఏప్రిల్ 1వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలంగాణ వీఎఫ్ఎక్స్, యానిమేషన్, గేమింగ్ అసోసియేషన్ తెలిపింది.

**PIB**

-----------------------

**IPL UPDATE**

ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో భాగంగా రేపు మధ్యాహ్నం మూడున్నర గంటలకు ఉప్పల్ మైదానంలో జరిగే మ్యాచ్ లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ జట్టుతో తలపడుతుంది. మ్యాచ్ నేపథ్యంలో పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు.

**Desk**

----------------------------------

**సంగారెడ్డి జిల్లా**

ప్రతి ఒక్కరు నీటిని పొదుపుగా బాధ్యతగా వాడాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు. కొండాపూర్ మండలంలోని తేర్పుల్ జడ్పీ ఉన్నత పాఠశాలలో జల దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ... నీటి సంరక్షణకు ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా చేపట్టాలని పిలుపునిచ్చారు.

**SANGAREDDY/ PTC**

---------------------

ఎండ్

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి సాయంత్రం 7 గంటల 5 నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

--------------------

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 22nd MARCH 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**
**SDP:BSR PAGE NO. 01.**

**KILLED**:

A Deputy Superintendent of Police (DSP) was killed in a road accident at Laxmareddy Palem, Hayatnagar this morning. According to police, TM Nandeshwar Babji who was working in the Rachakonda Commissionerate Control Room had gone for a walk on the Vijayawada-Hyderabad National Highway. While crossing the highway, he was hit by a State Road Transport Corporation bus. He died on the spot. The body of the DSP was shifted to Osmania General Hospital for a post-mortem examination. 06 MID-DAY

**DELIMITATION - JAC:**

The first Joint Action Committee meeting on fair delimitation began at Chennai this morning. Tamilnadu Chief Minister M.K. Stalin presided over the meeting. Tamilnadu Chief Minister M.K.Stalin said that the second Joint Action Committee on Fair Delimitation will be held at Hyderabad. Addressing the meeting, Stalin said that the delimitation based on the population will reduce the seats of representation at the Parliament which is against the values of democracy. He said that delimitation can be done provided it was fair and after consultations. Karnataka Deputy Chief Minister D.K. Shivakumar, Chief Minister of Kerala Pinnarayi Vijayan, Chief Minister of Punjab Bhagwant Singh Mann and Telangana

Chief Minister Revanth Reddy also attended the meeting. 10

NSD

**CM :**

Chief Minister Revanth Reddy called on unity of South Indian States to fight jointly the delimitation issue. Addressing the gathering at the first Joint Action Committee meeting on fair delimitation, Revanth Reddy said BJP is implementing a policy of 'demographic penalty'.South Indian States achieved fastest economic growth, bigger GDP, higher per capita income, jobs creation, best infrastructure development, better governance and best Social welfare. He said South Indian States cannot accept this proposed delimitation because it will "politically limit" the States. He asked Southern States representatives to stop BJP from implementing any unfair delimitation and urged the Prime Minister Narendra Modi must also do the same. He asked Prime Minister not to increase Lok Sabha seats numbers but conduct delimitation within the States. 11 T:27

PN



**BANDI :**

The meeting on delimitation of Lok Sabha constituencies was an attempt by the ruling DMK in Tamil Nadu to divert people's attention from the allegations of a "liquor scam" it is facing, Union Minister Bandi Sanjay Kumar told newsmen today in Karimnagar district, that Union Home Minister Amit Shah and Defence Minister Rajnath Singh have already stated that the modalities of delimitation have not yet been finalised and that there won't be any decline in the number of seats in the South. He alleged that all parties who participated in the Chennai conclave were corrupt and involved in scams and the meeting was like a "gang of thieves coming together".

08

PTC

**WEATHER :**

Thunderstorms accompanied by lightning and gusty wind and hailstorms are likely to occur at isolated places in the Komaram Bheem Asifabad, Mancherial, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Mahabubabad, Warangal, and Hanamkonda Jangaon districts of Telangana. The Meteorological Centre said in its daily weather report said that thunderstorms accompanied by lightning and gusty winds are likely to occur in isolated places in the State during the next three days. Light to moderate rain or thundershowers is likely to occur at a few places in Telangana during the next three days. The maximum temperatures fall by 2-3 degrees Celsius during the next two days and thereafter gradually rise by 2-3 degrees Celsius. Hailstorms occurred at isolated places in Jagityal, Kumaram Bheem, Rajanna Sircilla, Peddapalle and Mancherial districts of the State during the last 24 hours. Rain occurred at many places in Telangana during the same period12PN

**POSTS :**

In a move aimed at strengthening village administration, the State Government has approved the creation of 10,954 new Village Level Officer posts in the Revenue Department. These officers will be appointed from the pool of Ex-VROs/ VRAs and will be designated as "Grama Palana Officer (GPO)." The decision follows a detailed examination of the proposal by the Revenue Department, according to a Government Press Release. 05 T:52

PN

**BIRD FLU:**

After a brief lull, bird flu again struck two poultry farms in erstwhile Nalgonda district today forcing officials to intensify precautionary measures. Bird flu cases were reported at Gundrampally village in Chityal mandal and Dhothigudem in Bhoodan-Pochampally mandal in erstwhile Nalgonda district. Officials of State Animal Husbandry department started culling operations at the two poultry farms after samples tested positive at National Institute of High Security Animal Diseases in Bhopal. As many as 1.5 lakh chickens were culled in Gundrampally village and around 40,000 chickens in Dhothigudem village. The administration has also taken up sanitization at two poultry farms to prevent spread of disease, a senior official from the epidemiology wing of Animal Husbandry department said. 10

DESK

ADD DELIMITATION: BRS working president KT Rama Rao expressed serious concerns over potential fallout of ongoing delimitation process in South India. Speaking at the Conference, Rama Rao termed the move a threat to future of Southern States and warned that current policy risks undermining their economic contributions, governance achievements, and democratic representation. 05 PN

**WAVES:**

The Telangana VFX, Animation, and Gaming Association (TVAGA) announced the Unreal Cinematic Challenge, set to take place at World Audio and Video Entertainment Summit (WAVES 2025) in Mumbai. This pioneering competition aims to push boundaries of virtual cinematic storytelling, bringing together top talent from VFX, animation and gaming industries. The unreal

cinematic challenge invites both professionals and students to craft immersive cinematic sequences using unreal engine, fostering innovation and providing a platform for creators to showcase their skills. The top finalists - split equally between students and professionals - will receive an all-expenses-paid trip to WAVES 2025 in Mumbai. The last date for registration is April 1 and final presentations at WAVES 2025 are between May 1 to 4. This challenge underscores TVAGA' s commitment to empowering the VFX, animation, and gaming communities in Telangana and beyond.

12 T & U:79 PIB



**WATER SECURITY**:

The need for proper management of watershed has been emphasised for water security at a programme held on the World Water Day today. The Prof Jaishankar Telangana Agriculture University and Dr Marri Chennareddy Memorial Trust organised the two-day National Conference Extension education centre in Rajendranagar today. Speaking on the occasion, Trust Secretary Marri Shashidhar Reddy said the four-pronged water proposed by Water expert T Hanumantha Rao is the best method for water conservation and recalled how the strategy implemented at Gottigaripalli near Zaheerabad was successful. University Research director Dr Balaram stressed on making farmers partners in managing watersheds and include their suggestions and advises.

09 MSL

**ASSEMBLY**:

Protesting against the attitude of the Treasury benches towards opposition benches, BRS members staged a walkout from the Assembly today. During question hour, former Roads and Buildings Minister V Prashanth Reddy and Roads and Buildings Minister Komatireddy Venkat Reddy indulged in a verbal duel over road infrastructure development in the State. Prashanth Reddy said during the BRS regime, 8672 km of double lane roads and 669 km of four lane roads were developed at a cost of nearly 22,000 crore rupees. In contrast, the Congress government in the last 10 months developed only 55 km of the targeted 769 km he said. He also sought a reply from the Roads and Buildings Minister over the development of roads under the proposed Hybrid Annuity Model (HAM). Responding to Prashanth Reddy criticism, Komatireddy Venkat Reddy said the BRS government did not complete the Uppal flyover in the last 10 years. 12 PN

**T & U:100**



## HEAD LINES

01.Chief Minister Revanth Reddy calls for unity of South Indian States to fight jointly the delimitation issue.

02. Union Minister Bandi Sanjay meeting on delimitation of Lok Sabha constituencies was an attempt by the ruling DMK in Tamil Nadu to divert people's attention from the allegations of a "liquor scam" it is facing,

03. BRS members stages a walkout from the Assembly in protest against the attitude of the Treasury benches towards opposition benches.

04.Thunderstorms accompanied by lightning and gusty wind and hailstorms are likely to occur at isolated places in the Komaram Bheem Asifabad, Mancherial, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Mahabubabad, Warangal, and Hanamkonda Jangaon districts of Telangana.

-

**O R D E R**

DELIMITATION JAC → CM → ADD DELIMITATION →

BANDI → ASSEMBLY → POST →

///BREAK/// → WATER SECURITY → KILLED →

WEATHER → WAVES → BIRD FLU →

AND OTHER ITEMS ( IF ANY) →